# ఓం శ్రీ సాయిరామ్

# ప్రశాంతి సందేశ్ కి స్వాగతం.

# పోడ్కాస్ట్ 247: ఆలోచనలు మరియు సంకల్ప శక్తి యొక్క స్వభావం

***ఈ విషయం మీద సారాంశమును Prof.Anil Kumar గారు రచించిన "Sai Chology" అనే పుస్తకము నుండి పేజీలు 358 నుండి 364 వరకు గ్రహించబడినది.)***

*********

జీవితంలో ఒక ముఖ్యమైన లక్షణం ఏమిటంటే మన ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఒక ఆలోచన మనది అయితే అది స్థిరంగా మరియు మార్చలేనిది గా ఉండాలి. కాని నిజానికి అది చాలా భిన్నంగా ఉంటుంది. పరిస్థితులు మనకు సానుకూలంగా ఉన్నప్పుడూ మరియు అన్ని విషయాలకు సమాధానం వచ్చినప్పుడు, మనం బలమైన భక్తితో ఉంటామని గ్రహించాలి. కాని పరిస్థితులు మనకు అనుకూలంగా లేనప్పుడు,మన వ్యాపారం నష్టపోయినప్పుడు, పిల్లలు పరీక్షలో విఫలమైనప్పుడు, మనం బాబా దైవత్వాన్ని అనుమానించడం ప్రారంభిస్తాము.

కాబట్టి మన ఆలోచనలు అస్థిరమైనవి. మరియు నిరంతరం మారుతూ ఉంటాయి. ఉదయం పూట మనకు బలమైన భక్తి ఎందుకు ఉంటుంది? రాత్రి పూట మనం సందేహాలకు ఎందుకు లోనవుతాము? ఊహించలేని వాతావరణం వలె, మన ఆలోచనలు కూడ కదులుతాయి. కొన్ని సార్లు మనం వెంటనే పుట్టపర్తిని సందర్శించాలని అనుకుంటాము. ఇతర సమయాలలో దానిని వాయిదా వేయాలని అనుకుంటాము. అందువల్ల కొన్ని నిర్ణయాలు తక్షణ చర్యకు పిలుపునిస్తాయని, కొన్ని నిర్ణయాలు చర్యను వాయిదా వేస్తాయని మనం గుర్తించుకోవాలి. ఆలోచన ఎప్పుడూ స్థిరంగా ఉండదు. అలాగే కొన్ని ఆలోచనలు స్వార్థ పూర్తమైనవి. మరికొన్ని నిస్వార్థమైనవి.

దేవునికి చేసే ప్రార్థన మన ఆలోచనలను పవిత్రంగా చేయగలదు. అవిశ్వాసాన్ని సృష్టించిన ఆలోచనలు కనుమరుగవుతాయి. ఒక సారి మనం భగవంతుడిని ప్రార్థిస్తే, నిరాశ, నిరుత్సాహం. నిస్పృహలన్ని కనుమరుగవుతాయి.

మనం ఇప్పుడు ఆలోచనలేని స్థితికి వచ్చాము . శ్రీ రమణ మహర్షి వంటి స్థాయిని చేరుకోకపోతే, సాధారణ ప్రజలకు ఇవి సాధించడం కష్టం. ఆలోచనలు ఉంటాయని అంగీకరించిన తర్వాత లక్ష్యం ఏమిటంటే, మన ఆలోచనలు స్వచ్ఛంగా , పవిత్రంగా, బలంగా మరియు శక్తివంతముగా ఉండాలి, తద్వారా అవి సంకల్ప శక్తిగా రూపాంతరం చెందుతాయి. దాని కోసం మనకు దేవుని దయ అవసరం.

మహా దుర్గ సంకల్పశక్తికి ప్రతీక. ఆ దైవము మన ఆలోచనలను స్వచ్ఛంగా మరియు బలంగా చేయడానికి మనకు సహాయం చేస్తుంది. దీనిని ఇచ్ఛాశక్తి లేదా దుర్గ అని పిలుస్తాము. మహా అంటే శక్తివంతమైనది. దుర్గ అంటే సంకల్ప శక్తి. దుర్గ అంటే పట్టు చీర, కిరీటం, మరియు ఆభరణాలు కలిగిన మహిళా అని మనం భావిస్తాము. కాని అవన్నీ ఆరాధన వస్తువును ఏర్పరుచుకొని చిహ్నాలు. అయితే ఆ ఆరాధన వస్తువుకు మించి, కొంత అధ్యాత్మిక లోతు ఉంది. మహా దుర్గ భావన గొప్ప అధ్యాత్మిక లోతును కలిగి ఉంది. మహా దుర్గ అంటే సంకల్ప శక్తి. మన ఆలోచనలు పరిశుభ్రమైనవి, నిస్వార్థమైనవి, పవిత్రమైనవి, మరియు దైవికమైనవి కావడానికి మనం మహా దుర్గను ప్రార్థిస్తాము.

ఆలోచన ఆశీర్వదించబడినప్పుడు, అది ధర్మ చర్యలోకి అనువదించబడుతుంది. ఆలోచన శక్తివంతమైన క్షణంలో అది ఇచ్ఛా శక్తి అవుతుంది. ఇది మనలను విశ్రాంతి తీసుకోవడానికి, లేదా నిద్ర పోవడానికి, ఎప్పటికీ అనుమతించదు. ఇది ప్రతి ఒక్కరి అనుభవం.

ఒక కుటుంబంలో, భార్య పుట్టపర్తికి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, భర్త అనుమతి ఇవ్వడం తప్ప ఏమి చేయలేడు. భర్త పుట్టపర్తికి రావాలని నిర్ణయించుకున్నప్పుడు, మొండి పట్టుదల గల భార్య కూడ అతనని అపలేదు. ఎందుకంటే ఆలోచన దైవికమైనవి. ఆ ఆలోచనను స్వామి ప్రోత్సాహిస్తారు. ఆ ఆలోచనను భగవాన్ ఆశీర్వదిస్తారు. దానిని ఎవరూ ఆపలేరు. భగవాన్ ప్రోత్సాహించిన, ఆశీర్వదించిన, అనుగ్రహించిన ఆలోచన ఖచ్చితంగా చర్యలోకి అనువదించబడుతుంది.

అన్ని ఆలోచనలు మనలను చర్య వైపు నడిపించవు. ఎందుకంటే అన్ని ఆలోచనలు స్వచ్ఛమైనవి కావు. మనం సంస్కారాల కారణంగా, మనకు మంచి చెడు, అన్ని రకాల ఆలోచనలు ఉంటాయి. నిజానికి మన మానసిక కాలుష్యం, గాలి మరియు నీటి కాలుష్యం కంటే ఘోరంగా ఉంటుంది. అందువల్ల ఆలోచన శక్తి వంతమైనది. మరియు ప్రార్థనతో కలిసి ఉంటే, ఆ దైవిక ఆలోచన సంకల్ప శక్తి అవుతుంది. అది అక్కడితో ఆగక మనలను చర్యలోకి తీసుకు వెళుతుంది.

మనం మన కేంద్రంలో ఏదైనా సేవ కార్యక్రమంలో పాల్గొనాలనుకుంటే లేదా భజన పాడాలనుకుంటే లేదా ధ్యానం చేయాలనుకుంటే, మనలను ఎవరూ ఆపలేరు. మనం సాయి సాహిత్యాన్ని చదువాలనుకుంటే మనలను ఎవరూ ఆపలేరు. ఎందుకంటే మన నిర్ణయం సంకల్ప శక్తి బలంగా ఉన్నాయి. కాని ఆలోచన సన్నగిల్లితే , అలాంటప్పుడు ఆ ఆలోచన శక్తివంతమైనది కాదు. మరియు మనం నెరవేర్చలేము. లేదా ఫలాన్ని ఆశించలేము. ఇటువంటి ఆలోచనలు ఎప్పుడూ చర్యకు దారి తీయవు. బలమైన, స్వచ్ఛమైన మరియు దేవునిచే ఆశీర్వదించబడిన ఆలోచనలు మాత్రమే చర్యలోకి అనువదించబడతాయి. అటువంటి చర్యను క్రియ అంటారు. ఆలోచన ఎంత శక్తివంతమైనదో ఆ చర్య కూడా అంతే శక్తివంతముగా ఉండాలి.

మన చర్యలు మన ఆలోచనలతో సరిపోవాలి. మన మనస్సులో ఒక నిర్దిష్ట ఆలోచన మరియు లక్ష్యం ఉండి, డానికి అనుగుణంగా చర్య తీసుకోకపోతే, అప్పుడు ఫలితం సున్నా అవుతుంది. ఉదాహరణకు, మనకు చదువులో బంగారు పతాకం కావాలంటే, వారానికి ఒక గంట మాత్రమే చదివితే, మన ఆలోచన బాగున్నప్పటికీ, మన చర్య పేలవంగా ఉంటుంది. మనం అధిక లాభం పొందాలనుకుంటే, క్రమం తప్పకుండా కార్యాలయానికి వెళ్లకపోతే, వ్యాపారం ఎలా విజయ వంతమవుతుంది ? మనం మంచి భక్తులుగా ఉండాలనుకుంటే, సమాయాన్ని అవసరమైన కబుర్లలో వెచ్చిస్తే, ఏమి సాధించలేము.

కాబట్టి చర్య ఆలోచనకు అనుగుణంగా ఉండాలి. చర్య మరియు ఆలోచనలు సామరస్యంగా లేనప్పుడు, జీవితం వైరుధ్యంతో నిండి ఉంటుంది. మన మంచి ఆలోచనలకు అనుగణంగా మనం జీవించలేము. ఇది నిరాశకు దారి తీస్తుంది. ధ్యానంలో కూడా మనం లోతైన ఏకాగ్రతను కలిగి ఉండలేము. ఎందుకంటే మనకు ధ్యానం అనే ఆలోచన ఉన్నప్పటికీ, చర్యలో మన ఆలోచనతో సామరస్యం లేదు.

అందువల్ల మన ఆలోచనలు మరియు చర్యలు ఒకదానికి ఒకటి భిన్నంగా ఉండటం. మన అధ్యాత్మిక నిరాశ మరియు మతపరమైన నిరాశకు ఒక కారణం. అవి సరిపోలడం లేదు. అవి ఏకరీతిగా, సామరస్యంగా ఉండవు. మనం uniform ధరించినప్పుడు, దుస్తులు సరిపోవాలి. అది సరిపోలకపోతే, కంటికి ఆకర్షణీయంగా ఉండదు. కాబట్టి మన ఆలోచనలు, చర్యలు చాలా భిన్నంగా ఉండటం వల్ల నిరాశ ఏర్పడుతుంది. ఆలోచన మరియు చర్య కలిసే ఉండాలి. అవి ఎప్పుడూ వేరుగా ఉండకూడదు.

చర్య కూడ ఆలోచించినంత శక్తి వంతంగా ఉండాలి. ఆ చర్యే క్రియ. మనం చర్యలో ఎలా శక్తివంతంగా ఉండగలం ? మనం మళ్ళీ భగవంతుడిని ప్రార్థించాలి.

"ఓ భగవంతుడా, నా చర్య కూడ శక్తివంతంగా ఉండేలా చూడటానికి నాకు సహాయం చేయండి. స్థిరమైన , బలమైన, స్వచ్ఛమైన మరియు పవిత్రమైన ఆలోచన కలిగి ఉండటానికి నాకు సహాయము చేశారు. ఇప్పుడు నా చర్య స్థిరంగా, బలంగా, ఫలవంతమైనదిగా , నా ఆలోచన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని నేను మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను.

కాబట్టి మన చర్యను ఆశీర్వదించే భగవంతుని రూపాన్ని మహాలక్ష్మి అంటారు. మహాలక్ష్మి అనేది కర్మ శక్తిని బలోపేతం చేసే భగవంతుని రూపం అయితే దుర్గా మన ఆలోచనా శక్తిని బలోపేతం చేస్తుంది.

ఆలోచన స్వచ్ఛంగా ఉండి, చర్య పవిత్రంగా ఉంటే, మొత్తం గందరగోళం అవుతుంది. రెండు అంశాలు నేరుగా నిష్పత్తిలో ఉండాలి. ఆలోచన చర్యకు ముందు ఉంటుంది. మరియు ఆలోచన తరువాత చర్య వస్తుంది. అందువల్ల రెండూ సమానంగా శక్తివంతంగా ఉండాలి. ఇది సత్యసాయి సందేశం.

ప్రార్ధనతో మీ చర్యను ప్రారంభించండి. మన చర్యను శక్తివంతం చేయడం ఎలా ? చర్యలో మనం ఎలా శక్తివంతంగా ఉండగలం? మన ఆలోచనలను శక్తివంతం చేసుకోవడం ఎలా ? మనం చర్యలను అర్ధవంతమైనవిగా, ఉద్దేశ్యపూర్వకమైనవిగా, లక్ష్య ఆధారితమైనవిగా, అధ్యాత్మికమైనవిగా, మార్చుకోవాలి. మనం ఏ చర్య తీసుకున్నా బాబా సలహా ఇస్తారు. మొదట ప్రార్ధన చేసి, ఆపై ప్రారంభించండి.

ఏదైనా వ్యాపారంలో, వైద్య సాధనలో, బోధనలో లేదా మనం చేసే ఏ పనిలోనైనా, ఒక సారి ప్రార్థించి, ఆ పై మన చర్యను ప్రారంభించిన తరువాత, అది ఆరాధన అవుతుంది. బాబా వారి ప్రకారం, పని అనేది ఆరాధనగా రూపాంతరం చెందుతుంది. కాబట్టి మన కార్యకలాపాల్లో శక్తి వంతంగా ఉండాలనే మొదటి నిబంధన ప్రార్ధన, సమర్పణతో మన పనిని ప్రారంభించడం. దీనిని మనం రోజు వారీ జీవితంలో చూడవచ్చు. ట్రక్కు డ్రైవరు ప్రార్ధన చేసి, నమస్కారం చేసి ఆపై మాత్రమే వాహనాన్ని ప్రారంభిస్తాడు. అదే విధంగా, నృత్య కారులు తమ ప్రదర్శనను ప్రారంభించే ముందు నెలకు నమస్కరిస్తారు. సంగీత కారులు కూడ అదే చేస్తారు. ఇదంతా ఎందుకంటే, చేపట్టవలసిన చర్య ఆశీర్వదించబడుతుంది. మరియు విజయంతమవుతుంది. చర్య ఎప్పుడూ సగం పూర్తి కాకుండా వదిలి వేయబడదు.

కాబట్టి మన చర్యలు మన ఆలోచనలతో సరిపోయేలా ఉండటానికిమరియు చివరి వరకు విజయవంతంగా కొనసాగడానికి మరియు మన లక్ష్యాన్ని చేరుకోవడానికి, మనం దేవుని ఆశీర్వాదాలు కోరుకుంటాము మరియు మన చర్యలకు నమస్కరిస్తాము. నా చర్యలకు నేను తలొగ్గుతాను. నేను నా కర్తవ్యానికి నమస్కరిస్తున్నాను. ఈ కర్తవ్యాన్ని నేను పవిత్రంగా భావిస్తాను. నేను ఈ విధిని ఒక ఆచారంగా భావిస్తాను. భగవాన్, నేను ఈ కర్తవ్యాన్ని మీకు అర్పణగా భావిస్తాను.

చర్యలు విజయవంతం అవడానికి అవి దేవునికి అంకితం చేద్దాము. అప్పుడు అవి నిస్వార్ధ మవుతాయి. మనం భగవంతునికి సమర్పితమవుతాము. దీని కోసం మనకు దేవుని ఆశీర్వాదం అవసరం. మన చర్యలను ఆశీర్వదించే దైవం యొక్క అంశం మహాలక్ష్మి, మన ఆలోచనలను ఆశీర్వదించే దైవం యొక్క అంశం మహా దుర్గ. ఈ రెండూ దైవ అంశములకు మనం ప్రార్థిస్తాము.

తదుపరి session లో మరింత విలువైన అధ్యాత్మిక అంతర్ దృష్టులు ఉంటాయి.

OM JAI SRI SAI RAM .